సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

అమర్‌నాథ్‌కు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ మద్దతు



అమర్‌నాథ్‌కు మద్దతు తెలుపుతున్న జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, పెట్టుబడులు శాఖ మంత్రి, గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ మద్దతు తెలిపింది. ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులు, బాక్సింగ్ క్రీడాకారులు 68వ వార్డు మిందిలో మంత్రి అమర్‌నాథ్ నివాసంలో ఆయనను కలిసి తమ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పూజారి మధుసూదనరావు, ఇండియన్ ఉమెన్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, యూత్ బాయ్స్ బాక్సింగ్ కోచ్‌లు పి.సీతారాం, పి.అమర్‌నాథ్, గంధం సాయి, వాసు, రాకేష్ రెడ్డి, వెంకట మౌళి, రవి, నితీష్ కుమార్, భాను, ప్రభుదాస్, అజయ్‌రెడ్డి, తిరుపతి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చే వరకు ఉక్కు ఉద్యమం ఆగదు

కూర్మన్నపాలెం : కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయానికి వెనక్కి తీసుకునే వరకు ఉక్కు ఉద్యమం ఆగదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఉక్కు దీక్షలు ఆదివారం నాటికి 1,158వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో స్టీల్ ప్లాంట్ చెందిన పలువురు వైఎస్సార్‌టీయూసీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ సభ్యులు, కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

భక్తిశ్రద్ధలతో విషు వేడుకలు

అక్కిరెడ్డిపాలెం: కేరళీయులు ఉగాది పండగ విషును ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం విషు పండగ సందర్భంగా శీలానగర్ స్వామి అయ్యప్ప దేవాలయంలో కేరళీయులు వేకువ జామునే అయ్యప్పను దర్శించుకున్నారు. ఆలయంలో కేరళ అర్చకులు ఎస్.ఆర్.వైద్యనాథన్ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి. అయ్యప్పకు సమర్పించిన నాణేలను విషు సందర్భంగా భక్తులకు అందజేశారు. విషును పురస్కరించుకొని స్వామి అయ్యప్ప విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయ సమితి, శ్రీ మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ప్రతినిధులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కొనసాగుతున్న గంగవరం పోర్టు కార్మికుల ఆందోళన

పెదగంట్యాడ : తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు గంగవరం పోర్టు ఒప్పంద కార్మికులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆదివారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గంగవరం పోర్టు యాజమాన్యం తమను నిర్లక్ష్యంగా చూస్తోందన్నారు. వేతనాలు పెంచమని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలన్నారు. కార్మికులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో గంగవరం పోర్టు యాజమాన్యం కక్ష సాధింపులకు దిగుతోందని వారు చెప్పారు. ఇక్కడ కార్మికులు తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారని ఆరోపించారు.

79వ వార్డులో ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మహిళా నేతలు

అగనంపూడి: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీప్రసన్న, మామిడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ ప్రభంజనమే



ఓటు అభ్యర్థిస్తున్న గుడివాడ అమర్‌నాథ్



ఇస్త్రీ చేస్తున్న అమర్‌నాథ్

- గాజువాక వైఎస్సార్ సీపీ అభ్యర్థి అమర్‌నాథ్

పెదగంట్యాడ: రాష్ట్రంలో ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభంజనం తథ్యమని గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. వైఎస్సార్ సీపీ 75వ వార్డు నాయకుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో 75వ వార్డు పరిధిలోని నెల్లిముక్కు రామాలయం వద్ద నుంచి ఆదివారం పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి హారతులు ఇచ్చారు. అనంతరం ఆయన వార్డు పరిధిలోని రామాలయం వీధి, శీకువానిపాలెం, రజకవీధి, నెల్లిముక్కు తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ముందు నుంచి అడ్డుకుంటున్నామన్నారు. గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, కొయ్య భారతి, పిట్ట కుంచారావు, నీలాపు అప్పారావు, వైపీ రమణ, పులి రాజారెడ్డి, మొల్లి చిన్న, పూర్ణానందశర్మ, ఉరుకూటి సింహాద్రి, వంశీకృష్ణ యాదవ్, గొందేశి రాము, మధుసూదన్‌రెడ్డి, నాగు, గొందేశి సుమన్‌రెడ్డి, వెంకటేష్, వంగలపూడి శ్రీను, పిట్టా రెడ్డి, కోరిబిల్లి శ్రీను పాల్గొన్నారు.

జగన్ సీఎం కావడం చారిత్రక అవసరం



మాట్లాడుతున్న గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్



సమావేశంలో పాల్గొన్న కళింగ సంఘాల సభ్యులు, ప్రజలు

కూర్మన్నపాలెం : అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. నూతన సంస్కరణలు–పరిపాలన వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిన తీరు దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. ఆదివారం జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడి గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద కణితి ఆర్‌హెచ్‌కాలనీ, గాజువాక ప్రాంత కళింగ సంక్షేమ సంఘాల సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కళింగ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తామన్నారు. జగనన్నకు ప్రజల్లో ఆదరణ నానాటికి పెరుగుతోందని, దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక ఎమ్మెల్యేగా అమర్‌నాథ్‌ను, విశాఖ ఎంపీగా బొత్సా ఝాన్సీని అత్యధిక మెజారిటితో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, గాజువాక వైఎస్సార్‌సీపీ నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, పేడాడ నరసింగరావు, పేడాడ రమణికుమారి, మండలాధ్యక్షులు బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, మంత్రి రాజశేఖర్, ముద్దపు దామోదర్‌రావు, పిన్నింటి సంతోష్, నరసింహమూర్తి, సన్యాసిరావు, ముద్దపు మురళీ, మొదలవలస వెంకటరమణ, కళింగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన అభిమానం.. హోరెత్తిన ప్రచారం



సిద్ధేశ్వరం ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహిస్తున్న అమర్‌నాథ్



అమర్‌నాథ్ ప్రచారానికి పోటెత్తిన నాయకులు, కార్యకర్తలు

పెదగంట్యాడ: అభిమానం పోటెత్తింది.. ప్రచారం హోరెత్తింది.. గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ 74వ వార్డులో ఆదివారం చేపట్టిన ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది. గౌరీ సేవా సంఘం వీధి, రజకవీధి, సిద్దేశ్వరం, దల్లివానిపాలెం, కోనవానిపాలెం, వెంపళ్లనగర్, వియ్యపువానిపాలెం, పల్లెపాలెం మీదుగా అంబేద్కర్ నగర్ వరకూ జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే గాజువాకను మరింతగా అభివృద్ధి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని తలపెట్టిందుకు చూస్తున్నారని, ఆయనను ఎవరూ అడ్డుకోలేరన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల దేవన్‌రెడ్డి, రొంగలి జగన్నాథం, రాజాన రామారావు, ఎన్వై నాయుడు, గొందేశి సత్యారావు, గొరుసు సత్యం, పులి అప్పలరెడ్డి, శీకు రమణ, వెంపాడ ప్రసాద్‌రెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, గొందేశి సత్తిరెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, రామలక్ష్మీ, ఒమ్మి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు



స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ బాగ్చీ, కమాండెంట్ హనీఫ్, అతిథులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో ఆదివారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సీఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్ ఆధ్వర్యంలో ప్లాంట్‌లోని ఫైర్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన వారోత్సవాలను స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె.బాగ్చీ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. స్టీల్‌ప్లాంట్ యంత్రాలు, పనిముట్లు రక్షణలో ఫైర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్లు బాగ్చీ, గణేష్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తార్ మహ్మద్ హనీఫ్, ఉప కమాండెంట్ నవీన్‌కుమార్‌లు సీఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్‌కు చెందిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వారోత్సవాల్లో వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 20న జరగనున్న ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ అధికారులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు

- మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో చేరిన టీడీపీ,జనసేన కార్యకర్తలు



మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో పార్టీలో చేరిన 79వ వార్డు జనసేన నాయకులు



పార్టీలో చేరిన భానోజీతోట, వాంబేకాలనీల టీడీపీ కార్యకర్తలతో మంత్రి అమర్‌నాథ్



వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన, టీడీపీ నాయకులతో ఆహ్వానిస్తున్న మంత్రి అమర్‌నాథ్



మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన 76వ వార్డు కల్లుగీత కార్మికులు

అక్కిరెడ్డిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన నచ్చి పలువులు తెలుగుదేశం, జనసేన నేతలు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో భారీగా చేరుతున్నారు. ఆదివారం చట్టివానిపాలెంలోని గాజువాక వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సమక్షంలో 79వ వార్డు సచివాలయ కన్వీనర్ తమ్మినేని శ్రీహర్ష ఆధ్వర్యంలో 100 మంది జనసేన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి మంత్రి అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యలు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో గుడివాడ అమర్‌నాథ్ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పార్టీలోచేరిన వారు పేర్కొన్నరాఉ. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి చిన్న, 79వ వార్డు ఇన్‌చార్జ్ మహాలక్ష్మి నాయుడు, కార్పొరేటర్ బొడ్డు నర్సింహ పాత్రుడు, సీనియర్ నాయకులు జమిందర్ మురళి, గొల్లవిల్లి నర్సింగరావు, ఆర్.ఏ.నాయుడు, ఎస్.రాము, ఎన్.గోవిందు, జి.సురేష్, చంద్రశేఖర్, కె.నర్సింగ్, ఆర్.చందు, ఎం.గోపి, చక్రవర్తి, టి.గాటీలు, బి.సత్యనారాయణ, ఆర్.నర్సింగరావు, సీహెచ్.గోవిందు, ఎన్.పుష్పనాథ్, ఎన్.రమణ, సిద్దార్థ నాయుడు, గౌతం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో ఉండి ఆస్తులు పోగొట్టుకున్నా..

భానోజీతోట, వాంబేకాలనీకు చెందిన టీడీపీ నాయకుడు నీలాపు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. 68వ వార్డు మిందిలో వీరికి గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ నివాసంలో పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తాను టీడీపీ కోసం పనిచేశానని, తనను పూర్తిగా వాడుకొని వదిలేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. చివరికి ఆర్థికంగా చితికిపోవడంతో కుటుంబ జీవనాధారం కోసం ఆటో నడుపుకునే స్థాయికి దిగిపోయానన్నారు. టీడీపీలో ఆర్థికంగా ఉన్న వారిని వాడుకుని వదిలేయడంతో పాటు ప్రస్తుతం పార్టీలో కార్యకర్తలకు, నాయకులకు సరైన గుర్తింపు, గౌరవం ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేదలకు, మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలకు ఆకర్షితుడినై భారీగా మహిళలతో మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో పార్టీలో చేరానన్నారు.

75వ వార్డులో వందమంది చేరిక..

జీవీఎంసీ 75వ వార్డుకు చెందిన వార్డు సెంట్రల్ టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్, 75వ వార్డు వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ములకలపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో 100 మంది జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ తన నివాసంలో పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి మార్టుపూడి పరదేశి, 75వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస రెడ్డి (బుజ్జి), నాయకులు వంగలపూడి శ్రీను, మనోజ్, చీరాల సురేష్, చీరాల హేమంత్, కాకినాడ శ్యామ్, నెలి మహేష్, నెల్లి రాజు, సింహాచలం, గంట్యాడ లక్ష్మణరావు, పెద్దాడ పండు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన కల్లుగీత కార్మికులు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు మిందిలో గాజువాక వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సమక్షంలో 76వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, శ్రీ వరహా లక్ష్మీనరసింహా స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ దొడ్డి రమణ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి అమర్‌నాథ్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గాజువాక నియోజకవర్గ కల్లుగీత కార్మికల పెదగంట్యాడ సొసైటీ అధ్యక్షుడు పీత సన్యాసిరావు మాట్లాడుతూ సుమారు 1000 మంది తమ సంఘం సభ్యులు వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.కార్యక్రమంలో పూడి రమణ, పాత్రుడు సంపంగి, అప్పలమూర్తి, పితాని వెంకటేష్, గురుమూర్తి (జిమ్), తాడికొండ జగదీష్, రంబా నారాయణ మూర్తి, మంత్రి శంకర్ నారాయణ, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు అంతర విభాగం క్రికెట్ పోటీల విజేత బ్లాస్ట్‌ఫర్నేస్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ అంతర విభాగం క్రికెట్ పోటీల విజేతగా బ్లాస్ట్‌ఫర్నేస్ జట్టు గెలుపొందింది. ఆదివారం ఉక్కు స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో తొలి బ్యాటింగ్‌కు దిగిన కోక్‌ఓవెన్స్ జట్టు 20 ఓవర్లలో 123 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యసాధనకు బరిలోకి వచ్చిన బ్లాస్ట్‌ఫర్నేస్ జట్టు 18 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 124 పరుగులతో విజేతగా నిలిచింది. విజేత జట్టుకు చెందిన సిహెచ్.శ్రీనివాస్ 70 పరుగులు చేసి నాటౌట్‌గా నిలువగా బౌలింగ్ చేసిన నరసింహ, అనీల్‌లకు చెరో మూడు వికెట్లు, నరేష్‌కు రెండు వికెట్లు తీశారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సీజీఎం మహంతి, జీఎం నాగ్, కృష్ణారావు, కార్మిక నాయకులు పి.వి. నగేష్, అప్పారావులు హాజరై కెప్టెన్ బి.వి. రమణ, జట్టు క్రీడాకారులను అభినందించారు.

ఘనంగా ధ్యాన మహాచక్రం

పెదగంట్యాడ : శ్రీ వినాయక పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధి జయలక్ష్మి ఆధ్వర్యంలో మహా చైతన్య శక్తి ధ్యాన మహాచక్రం కార్యక్రమాన్ని స్వతంత్రనగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీనివాస్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భగవద్గీత సందేశాన్ని అందించారు. భీమవరానికి చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీనివాసరావు ఆత్మ ధ్యానం, పత్రీజీ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

దార్శనికుడు అంబేడ్కర్



అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



నడుపూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గుడివాడ హిమగౌరి



గాజువాక పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దామా సుబ్బారావు



పెదగంట్యాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అమర్‌నాథ్

పెదగంట్యాడ: స్వేచ్ఛ, సమానత్వం హక్కుల జెండాను దేశ నలుమూలలా ఎగురవేసిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మార్టుపూడి పరదేశి, రోజారాణి, పల్లా పెంటారావు, గొందేశి వెంకటరమణారెడ్డి, వెంకటేష్, రాజారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. నడుపూరు ఎస్సీ కాలనీలో బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గాజువాక వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సతీమణి హిమగౌరి పాల్గొన్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు నాయకుడు దొడ్డి రమణ, మంత్రి శంకరనారాయణ, రంబ నారాయణమూర్తి, తాటికొండ జగదీష్ పాల్గొన్నారు. పెదగంట్యాడ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల దేవన్‌రెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, మొల్లి చిన్న పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

అక్కిరెడ్డిపాలెం: అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని రాష్ట్ర మంత్రి, గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ పిలుపునిచ్చారు. ఆదివారం చట్టివానిపాలెంలోని గాజువాక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, 68వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడివాడ లతీష్, శ్రీను పాల్గొన్నారు.

భెల్‌లో..: భెల్ (హెచ్‌పీవీపీ) నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో జీఎం (ఆపరేషన్స్), హెచ్‌ఆర్ హెడ్ సి.గౌరీశంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఏజీఎం ప్రొడక్షన్ నిరాఖర్ ముండా, అధికారులు మహాపాత్రో, కె.పి.మిశ్రా, జి.చంద్రశేఖర్, గుర్తింపు యూనియన్ నాయకులు సుభాకర్ సాహలా, జి.టి.పి.ప్రకాష్, ఎం.ముసిలిరెడ్డి, బి.రవీంద్రబాబు, పి.విశ్వశరావు, జి.కిరణ్, బి.రాజ్‌కుమార్, వెంకటరావు, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు నీరాజనం

కూర్మన్నపాలెం : కూర్మన్నపాలెం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో 86వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు , మాజీ మున్సిపల్ చైర్మన్ వి.వి.యస్.యమ్ రాజా, సంఘ అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు, సెక్రటరీ గాలి ఆనంద్ పాల్గొన్నారు. అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయమని 87వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు అన్నారు. పాతవడ్లపూడి అంబేడ్కర్ పార్కు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులు అర్పించారు.

స్టీల్‌ప్లాంట్‌లో..

ఉక్కునగరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌కు స్టీల్‌ప్లాంట్‌లో ఘన నివాళులర్పించారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె. బాగ్చీ ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఆర్ జీఎం కె. సంజీవరావు, డైరెక్టర్లు ఎస్.సి పాండే, సీహెచ్. ఎస్.ఆర్‌వీజీకే గణేష్, కార్పొరేటర్ గంగారావు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ పవర్‌గ్రిడ్‌లో జరిగిన జయంతి వేడుకల్లో డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.కె. చంద్రసేన్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు, పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు పేక రాజు, రాధా మనోహర్, హెచ్‌ఆర్ మేనేజర్ రితేష్, ఉద్యోగులు పాల్గొన్నారు. అంబేడ్కర్ కళాక్షేత్రంలో జరిగిన వేడుకల్లో స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ జీఎం సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

అగనంపూడి: దిబ్బపాలెంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ గాజువాక మాజీ సమన్వయకర్త ఉరుకూటి చందు, వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఇల్లపు ప్రసాద్, నక్కా రమణబాబు, జెర్రిపోతుల సమర, గుర్రం శ్రీను, యలమంచిలి అప్పారావు గెద్దాడ సత్యవతి, చంద్రమౌళి, మామిడి శ్రీను, శీరంశెట్టి గోవిందరావు పాల్గొన్నారు. దానబోయినపాలెంలోని అంబేడ్కర్ విగ్రహానికి 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ), బలిరెడ్డి నాగేశ్వరరావు, పెదిరెడ్ల హరీష్, ఎల్.వి.రమణ, కొండలరావు, గంగరాజు, రమణమ్మ రవిచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వార్డులోని పినమడకలో దళిత గ్రామీణ అభివృద్ధి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పులగపురి ఆశారాజు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ పూర్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండయ్యవలసలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బలిరెడ్డి శ్రీను, సమాచార హక్కు చట్టం కార్యకర్త పట్టా రామ అప్పారావు పాల్గొన్నారు.



దిబ్బపాలెంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక మాజీ సమన్వయకర్త ఉరుకూటి చందు

అణగారిన వర్గాల ఆరాధ్య దైవం అంబేడ్కర్

గాజువాక:అంబేడ్కర్ జయంతిని 72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, గుడివాడ శ్రీనివాస్, ధనలక్ష్మి, సురేష్, కుమార్ సాయి, జానకమ్మ, ఏసుబాబు, విజయ, వరలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 67వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్ర పటానికి డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 72వ వార్డు కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.